## ఫర్నిచర్ క్లీనింగ్ టిప్స్

ఐడియా

కొంతమంది వేలకువేలుపోసి కొన్న ఫర్నిచర్‌ను శుభ్రంగా పెట్టుకోవడంలో మాత్రం అశ్రద్ధ చూపుతుంటారు. హాలిడే రోజు తుడుచుకుంటాములేనని చెప్పి వాయిదా వేస్తుంటారు. కాని దీనివల్ల ఫర్నిచర్ అందం పాడవడమే కాకుండా జీవితకాలంపాటు ఉండాల్సిన ఫర్నిచర్ త్వరలోనే పనికిరాని వస్తువుగా మారే ప్రమాదం ఉంది.

వుడ్ ఫర్నిచర్‌కి తరచూ పాలిష్ చేయనక్కరలేదు. పాలిషింగ్ కన్నా శుభ్రమైన గుడ్డ తీసుకుని గట్టిగా తుడిస్తే చాలు ఫర్నిచర్ మిలమిల మెరుస్తూ ఉంటుంది.

ఫర్నిచర్ మీద నీరు పడినప్పుడు ఆ ప్రదేశంలో మరకలాంటిది ఏర్పడుతుంది. నీరు పడిన చోట గట్టిగా గుడ్డతో తుడిచేస్తే సరిపోతుంది. ఇది ఒక పద్ధతి. నీరు పడిన ప్రదేశంలో లెమన్ ఆయిల్ కొద్దిగా రాసి ఒక రాత్రంతా అలాగే వదిలేయండి. తెల్లారేసరికి ఆ ఆయిల్ ఇంకిపోతుంది. కొద్దిగా మిగిలితే దానిని గట్టిగా తుడిస్తే ఆ మరకపోతుంది. ఫర్నిచర్‌కి మెరుపు వస్తుంది.

అల్కహాల్, కూల్ డ్రింక్స్, సౌందర్యసాధనాలు, టానిక్కులు, ఫర్నిచర్ మీద పడితే వెంటనే ఇంకిపోతాయి. ఒకవేళ అలా కాకపోతే ఇక్కడ కూడా లెమన్ ఉపాయాన్ని ఉపయోగించి చూడండి. ఫర్నిచర్ మీద పాలుపడినప్పుడు మరక అంత త్వరగా పోదు. ఇది పోవాలంటే...బట్టను అమ్మోనియాలో ఉంచి మరక ఉన్న ప్రదేశంలో గట్టిగా తుడవాలి. బట్టను సిల్వర్ పాలిష్‌లో ముంచి కూడా దాంతో ఫర్నిచర్‌ను శుభ్రం చేయవచ్చు. లెదర్ చైర్‌ను కాని, సోఫాను కాని క్లీన్ చేసేటప్పుడు కొంచెం జాగ్రత్తగా ఉండాలి. అరకప్పు వెనిగర్‌లో పావుకప్పు నీరు కలిపి ఈ మిశ్రమంతో వీటిని శుభ్రం చేయాలి. ఆ తరువాత శాడిల్‌సోప్ వాష్ చేయాలి. ఈ సోపు హార్డ్‌వేర్ లేదా షూ దుకాణాలలో దొరుకుతాయి. దీనిని వాష్ చేసిన తరువాత శుభ్రమైన గుడ్డతో తుడిస్తే ఫర్నిచర్ మిలమిల మెరుస్తుంది.

వధువు ఒక పెద్ద వెదురు బుట్టలో కూర్చోగా ఆ బుట్టను వధువు మేనమామలు తీసుకువచ్చి ఆమెను పెళ్ళిపీటమీద కూర్చోబెడతారు. అనంతరం వధువు చేతిలోని కొబ్బరిబోండాంను వరుని చేతిలోపెట్టి కన్యాదానం కార్యక్రమం నిర్వహిస్తారు. వధువు తండ్రి ఇంతవరకు తాను వహించిన ఆమె బాధ్యతలను, సంరక్షణాభారాన్ని వరునికి అప్పగించే కార్యక్రమం ఇది. ఆ తరువాత వధూవరులిద్దరి చేతుల్లో జీలకర్ర, బెల్లం ముద్ద ఉంచుతారు. వారు ఆ ముద్దను పరస్పరం శిరస్సులపై పెట్టుకుంటారు. జీలకర్ర, బెల్లం ముద్దగా చేసిన తరువాత ఎలా విడదీయలేమో అలాగే వారి వైవాహిక బంధాన్ని కూడా ఎవరూ విడదీయలేరని చెప్పడానికి నిదర్శనం ఇది. అనంతరం వారిద్దరిమధ్య తెరసెల్లా తొలగిస్తారు. అటుపిమ్మట వధువు శిరస్సు మీదుగా కాడిని ఉంచి పురోహితుడు చేతితో పట్టుకున్న మంగళసూత్రాలమీదుగా బొట్లు బొట్లుగా పడేట్లు వరుడు కొద్దిగా నీళ్ళు వదులుతాడు. అనంతరం వరుని కుటుంబంవారు ఇచ్చిన మధుపర్కాన్ని ధరింపచేయడానికి వధువును తీసుకువెళతారు. మధుపర్కం ధరించిన వధువును ముత్తయిదువలు ఆరు ప్లేట్లలో చక్కెర, బియ్యం, పసుపు, గోధుమలు, పాలు, చలిమిడి ముద్ద దీపాలతో పెళ్ళిపీటలవద్దకు తోడ్కొనివస్తారు. ఆ తరువాత పెళ్ళికి వచ్చిన పెద్దల అందరితో ఆశీర్వచన పూర్వకంగా తాకించిన మంగళ సూత్రాలను మంగళవాయిద్యముల నేపథ్యంలో వరుడు వధువు మెడలో మూడుముళ్ళు వేసి కడతాడు. తదనంతరం తలంబ్రాల కార్యక్రమం జరుగుతుంది. వధూవరులు ఎదురెదురుగా కూర్చుని పసుపుపూసిన బియ్యాన్ని పరస్పరం శిరస్సులపై పోసుకుంటారు. ఈ కార్యక్రమం చూపరులకు ముచ్చట గొలుపుతుంది. అటుపిమ్మట వధూవరులకు కానుకలు ఇచ్చే కార్యక్రమం, వారిద్దరు పరస్పరం దండలు మార్చుకునే కార్యక్రమం జరుగుతాయి.

ఈ ప్రధాన వివాహ తతంగం పూర్తయిన తరువాత మధ్యలో అగ్నిహోత్రంతో స్థాలీపాకం కార్యక్రమం జరుగుతుంది. వధువుతో అన్నం వండిస్తారు. తరువాత ఒక నీళ్ళ బిందెలో ఒక ఉంగరం వేసి వధూవరుల చేత తీయిస్తారు. వారిద్దరిలో ఎవరు ముందుగా ఉంగరాన్ని చేజిక్కించుకుంటారోనని అంతా ఆసక్తితో ఎదురు చూస్తుంటారు. ఈ కార్యక్రమానంతరం సప్తపది ఉంటుంది. వధూవరులిద్దరూ కలిసి అగ్ని చుట్టూ ఏడడుగులు నడుస్తారు. ఈ సందర్భంగా వారిద్దరి దుస్తుల అంచులను కలిపి ముడివేస్తారు. చేయి చేయి కలిపి వారు అగ్ని చుట్టూ నడిచే ఏడడుగులు తమ వివాహ బంధం ఏనాటికీ విడదీయనిదిగా ఉండాలని దేవతలను ప్రార్థిస్తూ ప్రదక్షిణ చేస్తారు. వరుడు వధువు కాలికి వెండి మెట్టెలను తొడుగుతాడు (ఇంతవరకు జరిగే కార్యక్రమాలన్నీ ఆహ్లాదభరితంగా సాగితే) చివరిగా జరిగే అప్పగింతల కార్యక్రమం అందరినీ ముఖ్యంగా వధువు కుటుంబసభ్యులను ఉద్విగ్నతకు గురిచేస్తుంది. ఒక పెద్ద పళ్ళెంలో పాలుపోసి వధువు తల్లిదండ్రులు ఆ పాలలో ముంచిన వధువు చేతులను ముందు వరుని చేతిలో, తరువాత వరుని తల్లిదండ్రులు, సోదరసోదరీమణుల చేతుల్లో పెడతారు. అనంతరం వధువు వరుని కుటుంబం వెంట వారి ఇంటికి వెళుతుంది. వరుని ఇంట వధువుకు ఒకవైపు స్వాగతం చెపుతూనే మరొకవైపు ఆమెను ఆడపడుచులు ఆటపట్టించజూస్తారు. 16రోజుల పండుగతో వివాహ తంతు ముగుస్తుంది.

ఒకప్పుడు వివాహం అనంతరం వధూవరులను బ్యాండు మేళాలతో టాపులేని కారులో కొన్ని పురవీధులలో ఊరేగించేవారు. ఇప్పుడు ఈ వేడుకను జరపడమే కరవైంది. అదే విధంగా ఒకప్పుడు అలకపాన్పు తంతు కూడా ఉండేది. పెళ్ళికొడుకు అలిగి మంచం ఎక్కితే మామగారు వచ్చి ఏవో హామీలు ఇచ్చి ఆ అలకను మాన్పించేవారు. ఈ కార్యక్రమం కూడా ఇప్పుడు ఎక్కడో కాని జరగడం లేదు.